# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 25
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
అక్టోబర్ 07, 2024


www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో జర్నలిస్ట్స్ వర్క్‌షాప్
- మూడు రోజులపాటు సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ ప్రజెంటేషన్



8లో..

## లలితా త్రిపుర సుందరిగా అమ్మవారు

- ఐదో రోజుకు చేరిన శరన్నవరాత్రోత్సవాలు
- భద్రకాళిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని, కుడా చైర్మన్ ఇనగాల

# కేసీఆర్.. మిస్సింగ్

- పది నెలలుగా కనిపించడం లేదు
- ఎక్కడెక్కడో వెతికాము.. జాడ తెలియలేదు
- గజ్వేల్ పోలీసులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- వెతికి పెట్టాలంటూ విజ్ఞప్తి

మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గత పది నెలలుగా కనిపించడం లేదు. ఎక్కడెక్కడో వెతికాము.. జాడ తెలియలేదు. మీరైనా వెతికి పెట్టాలంటూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీసులకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ఆచూకీ కనిపెట్టి నియోజకవర్గ ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. ఆయనకు గజ్వేల్ ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కంటికి కూడా కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల కాలిలో ముల్లు దిగితే పంటితో తీస్తానంటూ ఎన్నికలకు ముందు చెప్పిన మాటలు మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ప్రజల సొమ్మును వేతనంగా తీసుకుంటున్న ఆయన ప్రజల్లోకి ఎందుకు రావడం లేదంటున్నారు. కేసీఆర్ యోగ క్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత ఆయనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలపై ఉందని, అందుకే ఆచూకి కనిపెట్టాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించారు. మరి ఇప్పటికైనా కేసీఆర్ ప్రజల ముందుకు వస్తారో..ఎప్పటి లాగే ఫామ్ హౌస్ కే పరిమితమవుతారో వేచిచూడాలి.

–వరంగల్ వాయిస్, వరంగల్



వివరాలు2లో..



8లో..

## మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి
- గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



2లో..

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ



# కేసీఆర్.. మిస్సింగ్



- పది నెలలుగా కనిపించడం లేదు
- ఎక్కడెక్కడో వెతికాము..జాడ తెలియలేదు
- గజ్వేల్ పోలీసులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- వెతికి పెట్టాలంటూ విజ్ఞప్తి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గత పది నెలలుగా కనిపించడం లేదని, వెతికి పెట్టాలని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీసులకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఆదివారం ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ఆచూకీని కనిపెట్టి నియోజకవర్గ ప్రజల ముందుకు తీసుకురావాలని కోరారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, పార్టీ కార్యకర్తలతో కలిసి గజ్వేల్ ఇన్ స్పెక్టర్ సైదాకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ మీరెక్కడా? అని ప్రశ్నించారు.

### మా బాధ్యత..

కేసీఆర్ యోగక్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించిన గజ్వేల్ ప్రజల మీద ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచి పది నెలలు కావస్తున్నా నియోజకవర్గంలో ఒక్క సారి కూడా కాలు పెట్టలేదని, ఆయన జాడే లేకుండా పోయిందని పేర్కొన్నారు. వారం రోజుల్లో కేసీఆర్ జాడను పోలీసులు కనిపెట్టకపోతే తామే నేరుగా రంగంలోకి దిగుతామని ప్రకటించారు. తామే కేసీఆర్ ఫామ్ హౌస్ కు స్వయంగా వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుంటామని అన్నారు.

### ప్రజలను మరిచారా..?

గజ్వేల్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ మూడో సారి గెలిసి ప్రతిపక్ష నేత పొందినప్పటికీ నియోజకవర్గ ప్రజలను మరిచారా అంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రజల కాలిలో ముల్లు దిగితే పంటితో తీస్తానని చెప్పిన నేడు ఎక్కడ కనిపంచడంలేదని ఆరోపించారు. అసలు కేసీఆర్ మీరెక్కడా అంటూ నిలదీశారు. ఎందుకు ప్రజలపై ఇంత కోపం అంటూ మండిపడుతున్నారు. కేసీఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించడమే మేము చేసిన పాపమా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రజల ముందుకు వారి యోగక్షేమాలు తెలుసుకోవాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని కోరుతున్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. పరిష్కార నిమిత్తం వాటిని ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల్లో పెండింగ్ దరఖాస్తులు అధిక సంఖ్యలో ఉన్నాయన్నారు. వచ్చే గ్రీవెన్స్ లోగా 80శాతం దరఖాస్తులు పరిష్కారం కావాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగంలో 17, హెల్త్, సానిటేషన్ లో తొమ్మిది, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)లో ఎనిమిది, టౌన్ ప్లానింగ్ లో 33, ఎలక్ట్రికల్ లో ఒకటి, హార్టికల్చర్ లో రెండు మొత్తం 70 అర్జీలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్, చంద్ర, రాజయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డీఎఫ్ఓ శంకర్ లింగం, టీపీఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి సీపీ రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, టీఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### ట్రాన్స్ఫర్ స్టేషన్ లో సివిల్ పనుల పరిశీలన.

హనుమకొండలోని బాలసముద్రం ట్రాన్స్ఫర్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని హనుమకొండలోని బాలసముద్రం, వరంగల్ పోతన నగర్ ప్రాంతాల్లోని సెకండ్ (ద్వితీయ) ట్రాన్స్ఫర్ స్టేషన్లను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓలు డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ రాజేష్, డీఈ సారంగం, ఏఈ సంతోష్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.




# బీసీలంతా ఏకంకావాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య
- మాస్టర్ జీ కాలేజీలో బీసీ ధూందాం సన్నాహక సమావేశం
- 14 మండలాల నుంచి హాజరైన ప్రతినిధులు
- బీసీ జేఏసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుందర్ రాజ్ యాదవ్
- త్వరలో పూర్తి స్థాయి జిల్లా కమిటీ ఎన్నిక

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాజ్యాధికారం, సామాజిక న్యాయం కోసం బీసీలంతా ఏకతాటిపైకి రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పిలుపునిచ్చారు. సోమవారం మాస్టర్ జీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ జేఏసీ కన్వీనర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అధ్యక్షతన బీసీ ధూంధాం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. బీసీలంతా ఏకతాటిపైకి రాజ్యాధికారం దిశగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అగ్రవర్ణాలు బీసీలను కులాల వారీగా విభజించి వారి పీఠాలు కదలకుండా చూసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులాలన్నీ రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

### గ్రామ స్థాయి నుంచే బలోపేతం..: సుందర్ రాజ్ యాదవ్

దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేయాలని జేఏసీ కన్వీనర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను సాధించాలంటే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ ఉద్యమం బలపడాలంటే ముందుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. ఆ ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ వరకు అన్నీ బీసీలే కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా మనం పనిచేస్తే కచ్చితంగా బీసీల రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఓరుగల్లు కేంద్రంగా ఉద్యమం..: ప్రొఫెసర్ గడ్డం భాస్కర్



ఓరుగల్లు కేంద్రంగా బీసీ ఉద్యమం మొదలైందని, దీన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఓఎస్ డీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ పిలుపునిచ్చారు. బీసీల కోసం బీపీ మండల్, కేంద్ర మాజీ మంత్రి శివశంకర్ పాత్రను మరువలేమని కొనియాడారు. పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో పాల్గొని తెగించి పోట్లాడలని ఆయన కోరారు. ప్రముఖ వైద్యులు, డాక్టర్ కాళీప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేం ఎంతా మాకు అంతా అనేవిధంగా మన వాటా మనకు దక్కేంత వరకు పోరాటం చేయాలని, ఏదైనా పోరాడితే సాధ్యమవుతుంన్నారు.

### బీసీ జేఏసీ చైర్మన్ గా సుందర్ రాజ్

సోమవారం జరిగిన బీసీ జేఏసీ ధూందాం కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ గా సుందర్ రాజ్ యాదవ్ ను 14 మండలాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవం ఎన్నుకున్నారు. కో-కన్వీనర్లుగా వంగ రవి, వేల్పుల సారంగపాణి, చీకటి ఆనంద్, సత్యనారాయణను నియమించారు. 42 మందిని జిల్లా కమిటీ బాధ్యులుగా ఎన్నుకున్నారు. బీసీ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేయడంతో పాటు గ్రామగ్రామాన బీసీలను ఐక్యం చేస్తూ గ్రామ కమిటీలు, మండల కమిటీల నిర్మాణం కూడా చేయనున్నట్లు నూతన చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థలే గీటురాయిగా పని చేస్తామని తెలిపారు. ఆ ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. దానికి అనుగుణంగా బీసీలంతా ఏకతాటిపైకి రావాలని, తమ కమిటీకీ అన్ని విధాల సహాయ సహకరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వేణు మాధవ్ గౌడ్, పులి రజినీ కాంత్, నరెడ్ల శ్రీధర్, మునిగాల సమ్మయ్య, కావటి స్వామీ, ఆకారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప కళాశాల డైరెక్టర్‌కు జాతీయ ప్రతిభా పురస్కార అవార్డు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ ఐలీ కరా?కర్ ను 2024 సంవత్సరానికి గాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎస్ పీఎల్టీఓ(దక్షిణ రాష్ట్రాల ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ) గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా కరా?కర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభావంతులైన వివిధ రంగాల్లో నిషా?తులైన వారిలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, విద్యారంగంలో వినూత్న రీతిలో క ృషి చేస్తున్నందుకు గాను, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటున్నందుకు ఈ సత్కారం అందుకొని ఉన్నానని మీడియాకు తెలిపారు. ఈ నెల 5న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, 15న భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ కింగ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంలో జయంతిని పురస్కరించుకొని 20న గుంటూరులో జరిగే కార్యక్రమంలో నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకుంటున్నట్లు తెలిపారు. ఐలీ కరుణాకర్ గౌడ్ బ్రిటన్ (లండన్ )లో ఉన్నత విద్యను పూర్తి చేసుకుని సామాజిక కార్యకర్త (సోషల్ వర్కర్)గా చేస్తున్న సమయంలోనే అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు సోషల్ వర్క్ అవార్డు అందుకున్నారు. 2016 నుంచి వందలాది మంది విద్యార్థులను కేవలం ఇంటర్మీడియట్ విద్యార్హతతో వివిధ శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడమే కాకుండా, వాళ్ల సర్వతోముఖోభావ ృద్ధికి తోడ్పటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత కర్నాకర్‌కు రామప్ప కళాశాల చైర్మన్ తేజస్విని, ఉపాధ్యాయ సిబ్బంది, టీపీటీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి, సునీల్ కుమార్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పద్మశాలి పరపతి సంఘం చేయూత



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన చేరాల భిక్షపతి ఇటీవల మరణించారు. దీంతో వారి కుటుంబాన్ని పద్మశాలి పరపతి సంఘం సభ్యులు సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందరరేగా పరపతి సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి రూ.5 వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొప్ప శివశంకర్, సభ్యులు కుమారస్వామి, తుమ్మరాజు, బైరి సహదేవ్, బైరి రాజమౌళి, మెండు నరసింహస్వామి, పులికంటి ప్రభాకర్ పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని ల్యాబర్తి శక్తి కేంద్ర పరిధిలో మండల సభ్యత్వ ప్రముఖ్ పంజా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సభ్యత్వ ఇంచార్జి కుసుమ సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్య అతిథి కుసుమ సతీష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశ అభివ ృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కష్టపడుతూ పనిచేస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం చిన్న, సన్నకారు రైతుల నుంచి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడానికి పీఎం కిసాన్ యోజన పథకాన్ని అమలు చేస్తూ ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తూ రైతు, దేశాభివ ృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఏర్పరచడానికి పనిచేస్తున్నారని, దీనివల్ల ప్రజలందరికీ లాభం చేకూరుతుందన్నారు. కాబట్టి, ప్రజలందరూ బీజేపీలో చేరి సభ్యత్వం తీసుకొవాలని కోరారు. జిల్లా కార్యదర్శి జిల్లా సభ్యత్వ సహ ఇంచార్జి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ బూడిద రమేష్, జిల్లా నాయకులు చంద్రమౌళి, గుండమల్ల కిషన్, బొల్లం కుమార్ స్వామి పాల్గొన్నారు.

# సమాజానికి నాగరికత నేర్పింది పద్మశాలీలే

### రాజకీయంగా చైతన్యవంతులు కావాలి
### పెగడపల్లి గ్రామం జిల్లాకే ఆదర్శం



**వరంగల్ వాయిస్, పెగడపల్లి :** ప్రపంచానికి నాగరికతను నేర్పింది పద్మశాలి కులస్తులేనని, పద్మశాలి కులస్తులు రానున్న రోజుల్లో రాజకీయంగా చైతన్యవంతులు కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో పద్మశాలి కుల కమ్యూనిటీ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరేందర్ ప్రారంభించి, గ్రామ పద్మశాలి యూత్ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందరరేగా గ్రామ యూత్ కమిటీ అఖిల భారత పద్మశాలి సంగం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాణిస్తూ రాజకీయంగా ఎదగాలని కోరారు. రెక్కాడితే గాని డొక్కాడని పద్మశాలి కులస్తులు చేనేత రంగంతో ఉపాధి లేక వలస కూలీలుగా మారుతున్నారని,




ప్రభుత్వాలు చేనేత రంగ అభివ ృద్ధి, పద్మశాలి కులస్తుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఇవాళ పెగడపల్లి గ్రామ పద్మశాలి కులస్తులు చందాలతో కుల షెడ్డును ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, ఇది హనుమకొండ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పెగడపల్లి గ్రామ యూత్ కమిటీని జిల్లా అధ్యక్షుడు ఆనందం అభినందిస్తూ, కమిటీని జిల్లాలోని పద్మశాలీలు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని, మా సహకారం జిల్లా పద్మశాలి కులస్తులకు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులు నల్ల సత్యం, వెంగళ వేణుగోపాల్, జిల్లా ఆర్గనైజర్ తుమ్మ రమేష్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కనుకుంట్ల లింగమూర్తి, పసునూటి ధర్మవీర్, ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీకాంత్, ఆర్గనైజర్ బిట్ల రాజేందర్, కోశాధికారి బూర్ల నాగరాజు, దూడం ప్రశాంత్, రాహుల్, వంశీకృష, సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలు ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 52,000 మంది గ్రామ పంచాయతీ కార్మికులు ఉద్యోగులు పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్లు డంపింగ్ యార్డ్ హరితహారం పల్లె ప్రక ృతి వనాలు వైకుంతధామాలు తదితర పనులలో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు లేకుండా ఆరోగ్యాలకు హాని కలగకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అలాంటి గ్రామపంచాయతీ కార్మికులకు నేటికీ పని భద్రత కల్పించకపోగా, శ్రమకు తగ్గ ఫలితంఇవ్వడం లేదన్నారు.

## నాట్య కిరణం అవార్డు అందుకున్న అలకనంద



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం సినీ విభావరి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ మండలం ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన భరతనాట్య వర్ధమాన న ృత్య కళాకారిణి కుమారి బానోత్ అలకనంద రాథోడ్ ఎంపికైన నాట్య కిరణం అవార్డుని ఆదివారం ఖమ్మం రామదాసు కళాక్షేత్రంలో అందుకున్నారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఐఆర్ఎస్ జీవన్ లాల్, ఖమ్మం, సీవీకే హాస్పిటల్ ఫౌండర్, చైర్మన్ డా.చెట్టి విజయ్ కుమార్ అలాగే మేనేజింగ్ డైరెక్టర్ డా చెట్టి స్నేహ గీత చేతుల మీదుగా నాట్య కిరణం అవార్డుని అందుకున్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ చిన్న వయసులోనే భరత నాట్యంలో పరమేశ్వరుడి ఆశీస్సులతో అవలీలగా వేదికపై 6 న ృత్య ప్రదర్శనలు ఇవ్వడం సాక్షాత్తు శివుడే దర్శనం ఇచ్చినట్లుగా సంతోషకరమైన విషయం అంటూ అలకనందను అభినందించారు. కార్యక్రమంలో కవి, గాయకులు స్వర మధురిమ అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్, మన్నెపల్లి మల్లికార్జున్, సీనియర్ గాయకులు నాగబత్తిని రవి, సుబ్రహ్మణ్యం కుమార్, పారుపల్లి సురేష్, ఎం.రవీందర్, ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ, మాధవరావు, మంథని కవి గాయకులు డా.ఎస్ వీఆర్ వెంకటేష్, చెరుకూరి రాజీ, చీమల కోటేశ్వరమ్మ, నాట్య కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గాజాపై మారణహోమాన్ని ఆపండి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణహోమాన్ని వెంటనే ఆపాలని ఏడాదికి పైగా సాగుతున్న భయంకరమైన మిలటరీ దాడుల వల్ల గాజా ప్రజలు దిక్కుతోచని స్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని, భారత్ తో పాటు ప్రపంచ దేశాలు అండగా నిలవాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు బొట్ల చక్రపాణి, కర్రె భిక్షపతిలు అన్నారు. సోమవారం వామపక్ష పార్టీల పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సీపీఐ, సీపీఎం, ఆర్ఎస్పీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా చక్రపాణి, భిక్షపతిలు మాట్లాడుతూ గాజా జనాభాలో 8శాతం మంది ప్రజలు యుద్ధం వల్ల నష్టపోయారు. హాస్పిటల్, పాఠశాలలు, దేవాలయాలు జనసమూహాలపైన దాడుల వల్ల 41లక్షల మంది మరణిస్తే, మరికొందరు ఆచూకీ లేకుండా పోయారు. క్షతగాత్రుల సంఖ్య లెక్కించలేకుండా ఉంది. ఇండియా, అరబ్ దేశాలతో పాటు ప్రపంచం పాలస్తీనియన్లకు అండగా నిలవాలని వారు కోరారు. ప్రపంచంలోనే అత్యంత కూ ృరమైన, అనాగరిక మిలటరీ వ్యవస్థను కలిగి ఉన్న ఇజ్రాయిల్ పాలస్తీనియన్ల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ దేశానికి ఒక జాతీయత ఉంటుంది. కానీ ఇజ్రాయిల్ కు మాత్రం ఆ దేశం మిలటరీనే జాతీయత అని ఎద్దేవా చేశారు. ఆయుధ సంపదతో చైనా, భారత్,



గల్ే తదితర దేశాలను తన గుప్పిట్లో పెట్టుకుని పాలస్తీనాతో పాటు పలు పశ్చిమాసియా దేశాలపై మిలటరీ దాడులకు పాల్పడుతున్నదన్నారు. పాలస్తీనా భూ బాగాన్ని అక్రమించుకుని అమెరికా అండదండలతో ఆ దేశ ప్రజలపై చేస్తున్న దారుణాలకు అంతులేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గాజా వీధులు నిత్యం రక్తంతో తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కౌడగని శివాజీ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ గంగుల దయాకర్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నేతలు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జి.రాములు, దోగ్గర తిరుపతి, వంకుడోత్ వీరన్న, మంద సంపత్, భాను నాయక్, సీపీఐ జిల్లా నేతలు అశోక్ స్టాలిన్, మద్దెల ఎల్లేష్, మునిగాల భిక్షపతి, మాలోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు అభివృద్ధి కనపడటం లేదా

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బతుకమ్మ పండుగ ముందుగానే ఆడబిడ్డల కుటుంబాల్లో పండుగ చూడాలానే ముందుగానే చెక్కులను పంపిణీ చేస్తున్నామని, చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కాజీపేట మండలానికి సంబందించిన 29మంది లబ్ధిదారులకు రూ.2903364 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులకు రూ.18వేల కోట్లతో రుణమాఫీ చేసింది, ఇంకా రుణ విముక్తి కానీ రైతులకు కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసిందన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని పలికిన నాయకుడు ఈ రోజు దొంగ మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలు పక్కన పెట్టింది మమ్మల్ని కాదు అన్నట్టు వ్యవహారిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష పార్టీలకు ప్రజల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వేల కోట్లు, లక్షల కోట్లు అంటూ సోషల్ మీడియాలలో వార్తలలో పత్రికలలో గాలిలో మేడలు కట్టిన మాదిరి చూపెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ ఆచరణలో పెట్టిందన్నారు. దూర దేశాలలో ఉంటూ కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానల్ లు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వంపై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిధి చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 5మంది లబ్ధిదారులకు రూ. 200500ల విలువగల సీఎం సహా నిది చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయ రాజాలి, ఏనుగు మానస రామ్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, కుమారస్వామి, సుంచు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తహసీల్దార్ భావ్ సింగ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో బతుకమ్మ సంబరాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీరామచంద్రుడి జన్మభూమి అయిన అయోధ్య నగరంలో ఓరుగల్లు మహిళలు బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. శ్రీ రామానుజ పొదుపు సంస్థ హనుమకొండ అధ్వర్యంలో పది రోజుల పాటు ఉత్తర భారత పర్యటనకు వెళ్లారు. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు వారణాశిని సందర్శించిన బ ృందం ఆదివారం అయోధ్య నగరానికి చేరుకున్నారు. ఇక్కడి ప్రధాన రామాలయం పరిసరాలలో బ ృందంలోని 50 మంది మహిళలు తెలంగాణ సంస్క ృతిని చాటే బతుకమ్మ పండుగ ఆట పాటలతో సందడి చేశారు. ఎక్కడ ఉన్నా ఈ పర్వానికి అంతే ప్రాధాన్యత ఉంటుందని ఓరుగల్లు మహిళలు చాటి చెప్పారు. డాక్టర్ టీవీ సుజాత కుమారి, టి.విజయలక్ష్మీ, టి.సుమన, పి.మాధురి, టి.సాహితి, పి.తేజోవతి, పి.అవంతి, పి.వనజ, వాణీశ్రీ, నిర్మల తదితరులు బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొన్నారు. సంస్థ నిర్వాహకులు చక్రధర స్వామి, వెంకటేశ్వర్లు, నరేందర్, దయాకర్, శ్రీకాంత్ పర్యవేక్షించారు. టూర్ మేనేజర్‌గా శ్రీనివాస్ వ్యవహారించారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది దరఖాస్తుదారుల వద్ద నుంచి అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి స్వీకరించారు. ఆ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 26 దరఖాస్తులు రాగా, 13 భూ సమస్యలకు సంబంధించినవి, 2 ఉపాధి కల్పించుటకు, 3 లోన్లు మంజూరు కోరుతూ, మిగతావి 8 వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్ఓ షహ ఫైసుల్ హుస్సేని, డీఎండీసీఎస్ఓ రాంపతి, డీసీఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఈఓ పాణిని, సీపీఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ మీటింగ్ విజయవంతం చేయాలి



**వరంగల్ వాయస్, శాయంపేట :** మండలంలోని గట్లకానిపర్తిలో సోమవారం గ్రామ అభివ ృద్ధి కమిటీ నిర్మాణానికి గాను గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం విధి విధానాలు గౌరవ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, కుల పెద్దల అభిప్రాయాలు సేకరించారు. ఈ సమావేశ పెద్దల అభిప్రాయాల ప్రకారం గ్రామస్తులు కొందరు మేధావులు కూడా దసరాకి గ్రామానికి వచ్చే అవకాశం ఉన్నందున కమిటీ నిర్మాణం, సద్దుల బతుకమ్మ, పండుగ తెల్లవారి శుక్రవారం ఉదయం ఏర్పాటు చేయు నిర?యం జరిగింది. కాబట్టి, సాధ్యమైనంత వరకు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కమిటీ నిర్మాణానికి సహకరించి విజయవంతం చేయాలన్నారు. నేడు " గ్రామ అభివ ృద్ధి " గురించి చర్చించే సన్నాహక సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి పేరు పేరున క ృత్ఞతలు తెలిపారు. రాబోయే శుక్రవారం "గ్రామ అభివ ృద్ధి కమిటీ"ని అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ హాజరై కమిటీలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ అభివ ృద్ధి కమిటీ ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు సమస్యల పరిష్కారానికి క ృషి చేయడం జరుగుతుంది. గ్రామానికి వైకుంఠ రథం వాహనం సమకూర్చుట, గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్మశాన వాటిక దగ్గర, వివిధ సెంటర్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు, గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు ప్రాధాన్యం ఇచ్చే విషయాలుగా గుర్తించడం జరిగింది.

## రఘు క్లినిక్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక శ్రీదేవి మాల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ ఓరుగంటి రఘుపతి నూతన "రఘు క్లినిక్ " ను ముఖ్యఅతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కుమార్తె, అల్లుడు గోదా విష? వర్ధన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వల చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేను హాస్పిటల్ డాక్టర్ రఘు ప్రత్యేకంగా సన్మానించారు.

## సమస్యలు పరిష్కరించాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నేర వేర్చలేదని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అచ్చిరెడ్డి విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించి పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలంటూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కార్మికులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని హోరెత్తించారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధ ృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైతు భరోసా కోసం కలెక్టర్‌కు వినతి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతు భరోసా రూ.15000, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రుణమాఫీ చేసి, రైతు భరోసా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

.

## అన్నప్రసాద వితరణ



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సీఐ హరిక ృష? పాల్గొని దుర్గాదేవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అమ్మవారి క ృపాకటాక్షాలతో కమలాపూర్ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పంటలు సమ ృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమం చేపట్టిన కమిటీ సభ్యులను అభినందించారు. అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ జంగ భద్రయ్య రావి చెట్టు క్రింద వారి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారు రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ప్రతి రోజు నిత్య పూజలు, కుంకుమ పూజలు, హోమం నిర్వహిస్తున్నారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## ముత్యాలమ్మ ఆలయంలో చండీ హోమం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 36వ డివిజన్ పుప్పాల గుట్టలోని ముత్యాలమ్మ ఆలయంలో 5వ రోజు చండీ హోమం సామాజిక వేత్త, సుస్మిత గార్డెన్ యజమాని ఎల్ శ్రీనివాస్ నిర్వహించారు. మహా అన్నదాన ప్రసాద వితరణను చేశారు.

## బాధిత కుటుంబాలకు యుగంధర్ యాదవ్ చేయూత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాలకు మల్లారెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ ఆర్థిక సాయం అందించారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వక్కల ఉప్పలమ్మ, వక్కల సమ్మయ్య కుక్కమూడి ప్రమీల ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు. వారికి ఆర్థిక సాయం 50 కిలోల బియ్యం చొప్పున మాజీ ఉపసర్పంచ్ యుగంధర్ యాదవ్ అందించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, పల్లె గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు

## కేయూలో ఎన్సీసీ కేడట్లకు శిక్షణ



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో 10 రోజుల సీఏటీసీ-VIII క్యాంప్ జరుగుతున్నట్లు క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్ ఎస్ రమదురై తెలిపారు. ఈ క్యాంపు గత నెల 30 నుంచి ఈ నెల 9 వరకు కొనసాగుతుందన్నారు. సోమవారం ఎనిమిదవ రోజు ఎన్సీసీ క్యాడెట్స్ ఆర్మీ విన్యాసాలను నిర్వహించారు. ఆర్మీలో నిర్వహించే మెలకువలు శత్రువులను ఎలా చేధించాలని, ఆయుధాలను ఎలా శత్రువులపై గురి పెట్టాలో చేస్తూ, యుద్ధభూమిలో శత్రువులను నిర్మూలించే పద్ధతులను, విజయం సాధించే మెలకువలను, కఠినమైన అడ్డంకులను ఎలా అధిగమించాలో ఈ విన్యాసాల ద్వారా యూనివర్సిటీ క్రీడా మైదానంలో యుద్ధ భూమిని తలపంచే విధంగా శిక్షణ ఇచ్చారు. క్రీడా ప్రాంగణంలో ఉదయం యుద్ధభూమి తలపించే విధంగా పొగ బాంబులు, ఒరిజినల్ వెపన్స్ తో విన్యాసం చేశారు. ఢిల్లీలో ప్రదర్శించే డ్రిల్, పరేడ్ విన్యాసాలను శిక్షణ ఇన్ స్పెక్టర్లు నిఖిలేష్, దీపక్ ఎన్సీఓలు కఠోరమైన శిక్షణ ఇస్తున్నట్లు క్యాంప్ కమాండింగ్ అధికారి తెలిపారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో భారత ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు, యువత భవిష్యత్తు దేశ సేవకు సిద్ధంగా ఎలా ఉండాలో శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నర్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ విజయ్, లెఫ్టినెంట్ డాక్టర్ షాడ స్వామి, సుబేదారి మేజర్ సౌరస్య, సెకండ్ ఆఫీసర్ రాజ మాణిక్యం, థర్డ్ ఆఫీసర్ వాసు, భవాని, సూపరిండెంట్ అరుణ, కుమార్ స్వామి, సతీష్, మహేష్, జేసీఓలు, బీహెచ్ఎం, జేసీఓ ఖదం, 500 మంది క్యాడేట్స్ పాల్గొంటున్నారు. .

## వినతులను స్వీకరించిన కొండా మురళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాంనగర్ లోని కొండా క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించారు. ప్రజా సంక్షేమం శ్రేయస్సే పరమావధిగా ప్రజల సమస్యలను సావధానంగా వింటూ కొండా మురళి సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజలు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖల కు సంబంధించి వచ్చిన మొత్తం (74) దరఖాస్తులను అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, డీసీఓ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న, ఏడీ సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డీపీఓ హరిప్రసాద్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

### కేంద్ర మంత్రికి ఏఐజీడీఎస్ జాతీయ అధ్యక్షుడి వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రామీణ తపాలా ఉద్యోగులకు కనీస వేతనాన్ని అమలు చేసి, కనీస సౌకర్యాలు కల్పిస్తూ కమలేష్ చంద్ర కమిటీ అనుకూల సిఫారసులను అమలు చేయాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు సంఘం నేతలతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ మేరకు ఏపీలోని విజయవాడలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి పలు సమస్యలు వివరించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు మెడికల్, కనీస పెన్షన్ సౌకర్యం లేకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు నిరంతరం ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుని విలువైన సేవలు అందిస్తున్నారని మంత్రికి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టాఫీస్‌లను తమ ఇళ్లలో నిర్వహిస్తున్నామని, అందుకు సరైన ఇంటి అద్దె, న్యాయమైన అలవెన్స్ లేదని, ఉద్యోగ విరమణ తర్వాత కనీస పెన్షన్ కూడా లేదని పేర్కొన్నారు. సీనియర్లకు 12,24,36 ఏళ్ల సర్వీస్‌కు సరియైన ఆర్థిక ఇంక్రిమెంట్లు న్యాయంగా అమలు కావడం లేదన్నారు. పేరుకు 5గంటల పనిగంటలతో నియమించబడినా.. రోజుకు 8 గంటల నుంచి 10 గంటల పాటు పనిచేయాల్సి వస్తోందని, కనుక గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే దిశగా ఆలోచించాలని విన్నవించారు. ప్రతీ బ్రాంచ్ ఆఫీస్‌లో ఎస్‌బీ, ఆర్డీ, సుకన్య, ఐపీపీబీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఆర్పీఎల్‌ఐ అకౌంట్లను వేల సంఖ్యలో నిర్వహించడమే గాక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో జీడీఎస్‌లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. పెరిగిన పనిభారానికి తగిన వేతనం రావడం లేదని, అందుకు తగు సానుకూల నిర?యాలతో దేశంలోని మూడు లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులకు న్యాయం జరిగే దిశగా ఆలోచించాలని కోరారు. అయితే, ఏఐజీడీఎస్ నేతల వినతిమేరకు స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ తెలంగాణ అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ పెరుమాండ్ల తిరుపతి, హనుమకొండ డివిజన్ కోశాధికారి జే బాపూజీ, మర్రి కొమురారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

### వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండను నిరసిస్తూ సోమవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్ లో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఎంసీపీఐయూ, సీపీఐ ఎంఎల్ లిబరేషన్, ఎస్ యూసీఐ, ఆర్ఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై ధర్నా నిర్వహించారు. గాజా ప్రాంతంలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం గత సంవత్సరం అక్టోబర్ 7న దాడులు మొదలుపెట్టి నేటికి సంవత్సరం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆయా పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు అరగంటసేపు ధర్నా నిర్వహించారు .పాలస్తీనా ప్రజలపై దాడులు నిలిపివేయాలి, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, భారత ప్రభుత్వ అమెరికా ఇజ్రాయిల్ అనుకుల విధానాలు విడనాడాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఎస్ యూసీఐ రాష్ట్ర నాయకులు గంగాధర్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి నవీద్ హకీమ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్రా ప్రతాప్ గన్నారపు రమేష్, ఎలకంటి రాజేందర్, సుంచు జగదీష్, ఎండీ బషీర్, సత్యనారాయణ, ఆరూరి కుమార్, పనాస ప్రసాద్, సంగి ఏలేందర్, దుర్గయ్య, ప్రసంగి, చిలువేరు సుస్మిత, హరిబాబు, ఎస్ కే పాషా, కంది రవిలతో పాటు ఆయా పార్టీల ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీలు



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగ శాయిపేటలో ఆదివారం సాయంత్రం 8 గంటలకు కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీల కార్యక్రమాన్ని జనతా పరపతి సంఘం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూరచందర్ , జనతా పరపతి సంఘం అధ్యక్షుడు కెడల మల్లేశం విచ్చేసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహారాములు సభా అధ్యక్షత వహించగా జడ్జీలుగా జక్కం దామోదర్, ఎలుగు రవికుమార్, బొలిశెట్టి కమలాకర్, చిగిరి కుమారస్వామి, కేడల కరుణ, పోశాల మాధవి వ్యవహరించారు. వరంగల్ జిల్లాలోని రంగశాయి పేటలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గత 29సంవత్సరాలుగా మహి ళలలో దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనతా పరపతి సంఘం అధ్యక్షుడు కేడల మల్లేశం, ప్రధాన కార్యదర్శి పోశాల మల్లికార్జున్, కోశాధికారి హనుమాన్ల రమేష్, సేవాసమితి సభ్యులు బొల్లెపల్లి రాజు, కత్తెరపల్లి వేణు, కొట్టే వినయ్ కుమార్, బొల్లెపల్లి పెద్దరాజు, రాజశేఖర్, మహిళలు పాల్గొన్నారు.

## అట్లాంటలో బతుకమ్మ వేడుకలు



**వరంగల్ వాయిస్, అట్లాంట :** బతుకమ్మ పండుగ గొప్పతనం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. తెలంగాణ రాష్ట్రం మొదలుకొని ప్రపంచ నలుమూలల బతుకమ్మ పండుగను తెలుగు వాళ్లు ఎక్కడున్నా అంగరంగ వైభవంగా పండగ చేసుకోవడం ప్రతి ఏటా వస్తున్న ఆనవాయితీ. సంస్క ృతి సాంప్రదాయానికి పెట్టింది పేరైన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలతో పాటు విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని దేశరాజ్ పల్లి గ్రామానికి చెందిన కొనిశెట్టి సుప్రియ-మహేందర్ దంపతులు సాఫ్ట్ వేర్ ఉద్యోగంతో అమెరికాలో స్థిరపడ్డారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంట (టీఏఎంఏ) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు కొనసాగుతుండగా వీరు ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మ అక్కడి ప్రజల్ని, తెలంగాణ వాసులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రంగురంగుల పూలతో ప్రత్యేకంగా రూపొందించిన బతుకమ్మ పైభాగంలో దేవి విగ్రహాలు చుట్టూ తిరుగుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్రింది భాగంలో తామర పువ్వు, హంస మాదిరి బొమ్మ ఉండడం విశేషం. ఈ బతుకమ్మ ఈ ఏడాది టీఏఎంఏ పోటీల్లో మొదటి బహుమతి గెలుపొందగా గత కొద్ది సంవత్సరాలుగా ఈ దంపతులు చేస్తున్న బతుకమ్మకు ఫస్ట్ ప్రైజ్ రావడం విశేషం.

# 14న విద్యా రంగ మార్పులపై రౌండ్ టేబుల్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారిలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి హాజరైన తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు నన్నెబోయిన తిరుపతి, కడారి భోగేశ్వర్, అటుకుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రెండు జిల్లాల వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ప్రొఫెసర్లు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాల నాయకులు హాజరై చర్చలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా పరిపాలన తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యా రంగా విధ్వంసం కొనసాగుతుందన్నారు. విద్యారంగ సంక్షోభం నుంచి బయటపడడానికి సరైన విద్యా విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక అనాలోచిత చర్యలు చేపడుతుందన్నారు. 30వేల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన విద్యా సౌకర్యాలు కల్పించకుండా విద్యారంగంలో అంతరాల దొంతరలుగా మరొక రకమైన పాఠశాలలు నెలకొల్పడం సరైనది కాదన్నారు. అశాస్త్రీయంగా ఉన్న జీవో 25 ద్వారా పాఠశాల విద్యకు పునాదిగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేసే కుట్ర జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన 7.3శాతం నిధులతో పాఠశాలల అభివ ృద్ధి జరగదన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు కే.శ్రీనివాస్, ముత్యాల రఘుపతి, గొడిశాల సత్యనారాయణ, ఏ.గోవిందరావు, జి.వెంకటేశ్వర్లు,పి.మనోజ్ గౌడ్, నరసింహ స్వామి, ఉట్కూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను అందించగా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను ఆయా శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుంచి 79 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్ఓ వైవీ గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీఐకి కమిషనర్లను నియమించాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఆయన కార్యాలయంలో సోమవారం ఆర్టీఐ కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1)ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

### ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి



**వరంగల్ వాయిస్, జనగామ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా మూడో మహాసభలు పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షురాలు ఇవి అహల్య జెండాను ఆవిష్కరించారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం ఫొటోలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఈ మహాసభకు అధ్యక్షురాలిగా ఇర్రి అహల్య వ్యవహరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ వీర తెలంగాణ, సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ, మొదట తిరుగుబాటు ప్రారంభించిన చాకలి ఐలమ్మ మలు స్వరాజ్యంలా వారసత్వంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మహిళల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి మహిళా హక్కులను కాలరాస్తూ మహిళా చట్టాలను నీరుగార్చడంతో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు మహిళలపై, విద్యార్థినులపై అత్యాచారాలు, మానభంగాలు చేస్తున్నారని, మణిపూర్ రాష్ట్రంలో మహిళలను వివస్త్రలను చేసి రోడ్లమీద ఈడ్చుకుంటూ పోతున్న ప్రధానమంత్రి నోరు మెదపడం లేదని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ముస్లింలను ఊచకోత కోసి ముస్లిం మహిళ అయినా బిల్కీస్ భానుపై 11 మంది దుర్మార్గులు అత్యాచారం చేసి కుటుంబ సభ్యులందరినీ నిర్దాక్షిణ్యంగా చంపి వేసిన చరిత్ర ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలకు ఎటువంటి హక్కు లేనటువంటి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్త చేశారు. ఈ విషయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో కేసు వేసి 11మంది దుర్మార్గులను తిరిగి జైలుకు పంపించిన చరిత్ర మన సంఘానికి ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకుంటే మహిళల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నాయకురాలు ఆశ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షబానా, జిల్లా నాయకులు పందిళ్ల కళ్యాణి, మోకు భవాని, సీహెచ్ శ్రీలత, సౌందర్య, నిర్మల, రమాదేవి, నిర్మల, కావ్య, మమత, రజిత, రమ, పుల్లమ్మ, రాములమ్మ, మంగమ్మ, అనిత, అంజమ్మ, సుమారు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను నమోదు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ పిలుపునిచ్చారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి ఎమ్మెల్సీ ఓటరు నమోదు షెడ్యూల్ విడదల చేశారన్నారు. నవంబర్ 6 వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ కోనసాగి 23న జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాల అనంతరం డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 2025 జనవరి చివరిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు. యూటీఎఫ్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా నమోదు చేయించుకోవాలని సూచించారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



**వరంగల్ వాయిస్, శాయంపేట :** నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని తహసీల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. శాయంపేట గ్రామంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించారు. తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొనగా ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

## సబ్ మార్కెట్ యార్డు పరిశీలన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డును సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్ల బ ృందం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ కు అవసరమైన నిధులు కేటాయించి అభివ ృద్ధి చేసి క్రయవిక్రయాలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబాసి క ృష?మూర్తి, దాసరి భిక్షపతి నేత, రంగు బాబు, పెద్దలు పాల్గొన్నారు.

## లలితా త్రిపురసుందరిగా అమ్మవారు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని కాకతీయులచే కొలువబడిన భువనేశ్వరి సర్వేశ్వర స్వామి (రంగంపేట శివాలయంలో) దేవీ శరన్నవరాత్రులలో భాగంగా 5వ రోజు అమ్మవారిని స్కందమాత క్రమంతో అర్చన లలితా త్రిపురసుందరి అలంకరించి, చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య దాతలుగా చిదరు మమహేశ్వర దంపతులు, ఇరుకుళ్ల రమేష్ దంపతులు, శ్రీరాం రవిందర్ దంపతులు, గుండా శ్రవణ్ దంపతులు, కుంచె శివకుమార్ దంపతులు పాల్గొన్నారు.



# వీరిద్దరి సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలనుంది





'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. కరణ్ జోహర్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటానని చెప్పారు.






# దసరాకు సై అంటున్న కొత్త చిత్రాలు







- **రజనీకాంత్ వేట్టయాన్ 10న విడుదల**
- **11న రానున్న శ్రీను వైట్ల విశ్వం**

దసరకు పలు సినిమాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా అంటే అటు తమిళంతో పాటు, ఇటు తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తారు. 'జైలర్' విజయం తర్వాత రజనీ నటిస్తున్న మరో యాక్షన్ డ్రామా చిత్రం 'వేట్టయాన్'. 'జై భీమ్' వంటి సోషల్ మెసేజ్ మూవీతో ప్రేక్షకులను అలరించిన టి.జె.జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 10న విడుదల కానుంది.

పసందైన వినోదంతో పాటు అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 11న విడుదలవుతోంది. కావ్య థాపర్ కథానాయిక. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు చూస్తే.. కామెడీ, యాక్షన్ మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది.

దసరా బరిలో 'మార్టిన్'తో అలరించనున్నారు ధ్రువ సర్జా . ఆయన హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ఎ.పి.అర్జున్ తెరకెక్కించారు. వైభవి శాండిల్య కథానాయిక. ఈ సినిమా అక్టోబరు 11న విడుదల కానుంది. 'ప్రేక్షకుడు ఎంత ఊహించుకుని వచ్చినా.. దానికంటే ఎక్కువగానే ఉంటుంది ఈ సినిమా. చాలా విరామం తర్వాత ఇలాంటి కమర్షియల్ సినిమా వస్తోంది' అని చిత్ర బృందం చెబుతోంది.




అలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో వాసన్ బాలా తెరకెక్కించిన చిత్రం 'జిగ్రా'. ధర్మ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, ప్రొడక్షన్స్ సంస్థలు నిర్మించాయి. ఇది అక్టోబరు 11న థియేటర్లలోకి రానుంది.

సుధీర్ బాబు కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఆర్ణ కథానాయిక. షాయాజీ షిండే కీలక పాత్రలో కనిపించనున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచడంతో అంచనాలు నెలకొన్నాయి.

ఈ దసరాకి 'జనక అయితే గనక'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు నటుడు సుహాస్. సంకీర్తన కథానాయక. ఈ చిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సందీప్ బండ్ల దర్శకత్వం వహించారు. అక్టోబరు 12న ఈ మూవీ విడుదల కానుంది.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, అక్టోబర్ 07, 2024

# లలితా త్రిపుర సుందరిగా అమ్మవారు

- ఐదో రోజుకు చేరిన శరన్నవరాత్రోత్సవాలు
- భద్రకాళిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని, కుడా చైర్మన్ ఇనగాల



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు సోమవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం నిర్వర్తించి తర్వాత అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి (రాజరాజేశ్వరీ) గా అలంకరించి పూజారాధనలు జరిపించారు. అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనడానికి సంకేతంగా నిన్న అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఈ రోజు అమ్మవారికి స్కందమాతా క్రమం, బౌధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కాల్పాన్ని అనుసరించి చందముండహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ, సాయంకాలం శేషవాహన సేవ నిర్వహించారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారి దర్శనంతో యోగసిద్ధి కులుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులతోపాటు కుడా చైర్మన్ ను ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం, మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగములు దాతలచే అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. భద్రకాళి భక్త సేవా సమితి కన్వీనర్ అయితా గోపి ఆధ్వర్యంలో వేలాది మందికి నిత్యాన్నదానం నిర్వహించారు. సోమవారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- అడ్వాన్స్డ్ టెక్నాలజీలో జర్నలిస్ట్స్ వర్క్‌షాప్
- మూడు రోజులపాటు సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ ప్రజెంటేషన్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆహారం, ఆరోగ్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఎన్ యూజే(ఐ) సంయుక్త ఆధ్వర్యంలో ఇండోర్‌లోని రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ టెక్నాలజీలో జర్నలిస్ట్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 5 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 మంది జర్నలిస్టులు పాల్గొనగా తెలంగాణ నుంచి తోకల అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వర్క్ షాప్ ను రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ (ఆర్ఆర్ సీఏటీ) డైరెక్టర్ డాక్టర్ ఉన్మేశ్ డి మల్షే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ యొక్క యూనిట్ లేజర్లు, పార్టికల్ యాక్సిలరేటర్లు సంబంధిత సాంకేతికతలకు సంబంధించిన అణు యేతర ఫ్రంట్ లైన్ పరిశోధన రంగాల్లో ఆర్ అండ్ డీ నిమగ్నమైందన్నారు. ఈ కేంద్రం లేజర్లు ఆక్సిలరేటర్లు, వాటి అప్లికేషన్లలో పరిశోధన, అభివృద్ధి కోసం ఒక ప్రధాన సంస్థగా వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా ఆహారం, వ్యవసాయం ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించామన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా అటామిక్ ఎనర్జీ అభివృద్ధి చేసిన వివిధ డిపార్ట్ మెంట్లకు చెందిన సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ ప్రజెంటేషన్ లతో పాటు జర్నలిస్టులను వివిధ లేబొరేటరీలకు తీసుకెళ్లి అక్కడ జరుగుతున్న ప్రయోగాత్మకమైన పరిశోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో చివరి రోజు ప్రతి జర్నలిస్టుకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.



# సభ్యత్వ నమోదుపై రివ్యూ

## పాల్గొన్న వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం, ఐనవోలు మండల బీజేపీ నాయకులతో కలిసి వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన సభ్యత్వాలు, లక్ష్యానికి అనుగుణంగా జరగాల్సిన సభ్యత్వ నమోదుపై కార్యాచరణ గురించి కూలంకుశంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ బీజేపీ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర రావు, జిల్లా కోశాధికారి మహేశ్వర గౌడ్, సీనియర్ నాయకులు తాళ్లపెల్లి వెంకటనారాయణ గౌడ్, సూదుల రవీందర్ రెడ్డి, కోట నర్సయ్య గౌడ్, టి.రాజా గౌడ్, మండల ఉపాధ్యక్షులు నాగరాజు, మండల కార్యదర్శి అనిల్ కుమార్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పాక కుమార్, బీజేవైఎం మండల కార్యదర్శి పులి సాగర్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా టీఎన్ జీఓస్ యూనియన్ అత్యవసర కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరుగు బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని డిపార్ట్మెంట్ల మహిళా ఉద్యోగులు తమ బతుకమ్మలతో రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు.

# మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి
- గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** మత్స్యకారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అందుకే 100 శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. స్టేషన్ ఘన్ పూర్, జఫర్ ఘడ్ రిజర్వాయర్ లలో సోమవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి డాక్టర్ కడియం కావ్య, కడియం శ్రీహరి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను చెరువుల్లో పోశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మత్స్య కార్మికులు ఆర్థిక పరిపుష్టి సాధించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోందన్నారు. గత పదేళ్లుగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. గత పాలకులు తినడం, తాగడమే పనిగా పెట్టుకున్నారని



ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఏదో పొడిచేస్తామంటూ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. సిగ్గులేకుండా ఉప ఎన్నికలు వస్తాయంటూ ఊహల్లో తేలిపోతున్నారన్నారు. సంక్రాంతికీ వచ్చే బసవన్నల్లాగా డ్యాన్స్ లు వేస్తున్నారన్నారు. మత్స్య కారులకు అన్ని విధాలా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తాను నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దేవాదుల ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఆ ప్రాజెక్ట్ ద్వారానే నేడు స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో రెండు పంటలకు నీరు అందుతోందని, దీంతో ముదిరాజ్ లకు, బెస్త వారికి జీవనోపాధి లభిస్తుందన్నారు. ఒక్క స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోనే రాజవరం, ఘనపూర్, అశ్వరావుపల్లి, ధర్మసాగర్, నవాబ్ పేట, నష్కల్, జఫర్గడ్ రిజర్వాయర్ లు ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులకు మత్స్య సొసైటీల ద్వారా ఉచిత చేప పిల్లలు అందించడమే కాదు రూ.5లక్షల ప్రమాద బీమాను సైతం ప్రభుత్వం పూర్తి ఉచితంగా కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. గతంలో చేపలు తిందామంటే దొరికేవి కావని, ఇప్పుడు ఏ ఊరికి వెళ్లినా చేపలు లభిస్తున్నాయని అన్నారు. మీ అందరి సహకారంతో జఫర్ ఘడ్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, మత్స్య శాఖ అధికారులు, మత్స్య సొసైటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com